## క్లుప్తంగా

### నాణ్యతగా మధ్యాహ్న భోజనాలు



భోజనం రుచి చూస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి

**సంతబొమ్మాళి:** స్థానిక కేజీబీవీ, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలను జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి మంగళవారం పరిశీలించారు. నాణ్యతగా భోజనం పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సర్పంచ్‌లు బి.మోహన్‌రెడ్డి, కె.లక్ష్మి, జె.బాబూరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యాత్ర విజయవంతం చేయాలి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

**మందస:** సమస్యల సాధనకు నిర్వహిస్తున్న ప్రజారక్షణభేరి బస్సు యాత్ర విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.మోహనరావు కోరారు. భైరిసారంగపురం, పింపిడియా, చిన్నబరంపురం, మందసలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.గణపతి, పి.దేవేంద్ర, కె.కేశవరావు, హమాలీ సంఘం నాయకులు ఎస్.వల్లభరావు, ఎ.కృష్ణారావు, సీహెచ్ అప్పన్న, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


### సచివాలయ భవనాలు ప్రారంభం



జర్జంగిలో సచివాలయ భవనాలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ వెంకటరమణారావు

**కోటబొమ్మాళి:** మండలంలో జర్జంగిలో రూ.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, విలేజ్ క్లినిక్‌లను జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అన్నెపు సుశీల, పేడాడ వెంకటరావు, సింగిపురం వినోద్, మెండ తాత, నేతింటి సింహాచలం, బమ్మిడి గణపతి, కాళ్ల సంజీవరావు, సనపల కృష్ణమూర్తి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల ప్రత్యేకాహ్వానితులు రోణంకి మల్లయ్య, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజ్, ఎంపీటీసీలు వాన అసిరినాయుడు, బొడ్డు అప్పన్న, దుక్క రోజారాణి, హనుమంతు గోవిందరావు, కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి మూలవిరాట్‌కు కిరణ స్పర్శ



మహాలక్ష్మి అమ్మవారిని తాకుతున్న సూర్యకిరణాలు

**కంచిలి:** మండలంలోని కర్తలి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మూలవిరాట్‌ను మంగళవారం ఉదయం 6గంటల 32 నిమిషాలకు సూర్యకిరణాలు తాకాయి. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించి భక్తులు పరవశించారు. ఏటా అక్టోబర్ చివరి వారంలో ఈ అద్భుత ఘటన ఇక్కడ చోటుచేసుకుంటుంది.

### విద్యా ప్రమాణాలపై ఆరా



పుస్తకాలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**టెక్కలి:** టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ టెక్కలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 6, 10వ తరగతుల్లో విద్యార్థుల పాఠ్య పుస్తకాలు, అభ్యసనా పుస్తకాలు, నోట్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ తులసిరెడ్డి, హెచ్ఎం శోభారాణి పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**సోంపేట:** మండంలోని పలు సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న 8 వలంటీర్ల భర్తీకి ఈ నెల 2లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ బి.వెవెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్తలిపాలెం, కొర్లాం, పాలవలస, మాకన్నపురం, మామిడిపల్లి-2 సచివాలయ పరిధిలో ఒక్కోటి, సోంపేట సచివాలయాల పరిధిలో మూడు చోట్ల ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.

### విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**కాశీబుగ్గ:** ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలాస లయన్స్ క్లబ్ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు పుస్తకాలు, సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రోణంకి హేమాచలం, డాక్టర్ రాజేష్, ఎస్.అప్పారావు, డాక్టర్ కుమార్‌నాయక్, వైస్ ప్రిన్సిపల్ పి.మధు, పి.వి.రమణ, బి.నర్సింహులు, కొండల మధుబాబు పాల్గొన్నారు.

# సమైక్య ధీరుడు పటేల్

స్వాతంత్ర్యం నాటికి రాజరిక పాలనలో ఉన్న భారతదేశంలో వివిధ సంస్థానాలను ఒకే గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దిన సంస్థానాల విలీనాధీశుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వక్తలు కొనియాడారు. పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పటేల్ సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



మందస: లింబుగాంలో సమైక్యతా పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ లక్ష్మణరావు



వజ్రపుకొత్తూరు: గోవిందపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల మానవహారం



సంతబొమ్మాళి: దండుగోపాలపురంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పటేల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ



కంచిలి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ పైల రజని



కంచిలి: కత్తివరం పాఠశాలలో భారత్ ఆకృతి వద్ద విద్యార్థులు



సోంపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



వజ్రపుకొత్తూరు రూరల్: వంకులూరులో ఐక్యత చాటుతున్న ఉపాధ్యాయులు, చిన్నారులు



ఇచ్ఛాపురం: కస్పా జాలరివీధిలో..



ఇచ్ఛాపురం రూరల్: భవానీపురంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు



ఇచ్ఛాపురం రూరల్: ఎం.తోటూరులో జాతీయ సమైక్యతా ర్యాలీ చేస్తున్న సత్యసాయి విద్యార్థులు



నందిగాం: మానవహారంగా ఏర్పడిన పెద్దతామరాపల్లి విద్యార్థులు, ఉపాధ్యాయులు



కవిటి: రాజపురం బాలుర ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్ఎం శివరాంప్రసాద్



కవిటి: పెద్ద ఎర్రగోవిందపుట్టుగలో ప్రతిజ్ఞ చేస్తున్న బాలబాలికలు

## ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

**కోటబొమ్మాళి:** ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని టెక్కలి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మంగవారం చిట్టివలస సచివాలయం పరిధిలోని చవితిపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరావు, దువ్వాడ హైందవి, సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, సుంకరి జనార్దనరావు, మెండ నర్సింగరావు, గూట్ల లక్ష్మణరావు, వాన ఆదినారాయణ, సనపల కృష్ణమూర్తి, గురువెల్లి గోవిందరావు, చింతు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఇచ్ఛాపురం విద్యార్థులు



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**ఇచ్ఛాపురం:** తిరుపతిలో ఈ నెల 7 నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ స్విమ్మింగ్ పోటీలకు ఇచ్ఛాపురం ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన లలితాబెహర, సుభద్ర, మనోజ్‌బెహర, రాము బెహర, సింహాద్రి బెహర ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం విశ్వనాథం, వ్యాయామ ఉపాధ్యాయుడు టి.గణేష్, ఉపాధ్యాయులు, స్థానిక వ్యాపారవేత్త బత్తుల వెంకటరమణ మంగళవారం అభినందించారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం



బంతులు అందజేస్తున్న బొత్స మధు

**కాశీబుగ్గ:** నెల్లూరు జిల్లాలో ఈ నెల 4, 5, 6వ తేదీల్లో జరగనున్న బాల్ బ్యాడ్మింటన్ స్కూల్ గేమ్స్ పోటీలకు వెళ్తున్న బాలికల జట్టుకు కాశీబుగ్గ హైస్కూల్లో మంగళవారం కోచింగ్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా చినంచల గ్రామానికి చెందిన బొత్స మధు 24 బంతులు అందజేశారు.అందరికీ టీ షర్టులు పంపిణీ చేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్ఎం చిన్నమనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు హరనాథ్, తెప్పల గణేష్ పాల్గొన్నారు.

## పులి తిరుగుతోంది జాగ్రత్త



సమావేశంలో మాట్లాడుతున్న ఫారెస్టు అధికారి రాజు

**పలాస:** ఒడిశా సరిహద్దు, ఉద్దానం ప్రాంతంలో పులి సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ కాశీబుగ్గ రేంజి ఫారెస్టు అధికారి రాజు సూచించారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ అధ్యక్షతన పలాస మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఇందులో భాగంగానే ఫారెస్టు అధికారి మాట్లాడుతూ ఇటీవల ఒడిశా కొండల నుంచి పలాస మండలం లొత్తూరు సమీపంలోని గ్రామాల్లోకి పులి వచ్చిందన్నారు. అక్కడి నుంచి మందస మీదుగా, కంచిలి మండలంలోని ఉద్దానం ప్రాంతంలోకి ప్రవేశించిందన్నారు. పులి ఆనవాలు కనిపిస్తే తమకు తెలియజేయాలన్నారు. అనంతరం మండలంలోని వివిధ సమస్యలపై ఆయా శాఖ అధికారులను సభ్యులు నిలదీశారు. శివారు భూములకు వంశధార నీరు రాకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయని మండల ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీఓ ఎస్.రమేష్‌నాయుడు, ఈఓపీఆర్‌డీ మెట్ట వైకుంఠరావు, తహసీల్దార్ మధుసూదనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సభ్యులు బమ్మిడి దుర్యోధనరావు, మద్దిల పాపారావు, తలగాన శ్రీరాములు, సవర చంద్రమ్మ, సైని దేశయ్య, ఏపీఎం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం



మాట్లాడుతున్న పేరాడ తిలక్

**నందిగాం:** సచివాలయ పరిధిలో ప్రతి పేదవాడికి ఉన్నత వైద్యం అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రూపొందించారని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. నందిగాం మండలం కణితూరులో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అధ్యక్షతన పేరాడ తిలక్ ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేసిన వైద్య ఆరోగ్య శాఖకు చెందిన వైద్యులకు, ఏఎన్ఎంలకు, ఆశాకార్యకర్తలకు, అంగన్‌వాడీ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు, వలంటీర్లుకు ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేసిన వారికి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందిస్తారన్నారు. ఆఫ్‌షోర్ పనులు జోరుగా జరుగుతున్నాయని, విత్తనోత్పత్తి కేంద్రం వల్ల జిల్లా అంతటికీ వరి విత్తనాలు అందుతున్నాయని తెలిపారు. డీఎంహెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి మాట్లాడుతూ నందిగాం మండలంలో 7500 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పేరాడ భార్గవి, నాయకులు కురమాన బాలకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, లవునిపల్లి ధనరాజ్, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, బాలక మధు, చిన్ని జోగారావు,అంబోడి విష్ణు, అట్టాడ శ్రీనివాసరావు, కింతలి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పోటీల్లో అజిత్ ప్రతిభ



ప్రథమ స్థానంలో నిలిచిన అజిత్ మజ్జి(మధ్యలో)

**ఇచ్ఛాపురం రూరల్:** తిప్పనపుట్టుగకు చెందిన అజిత్ మజ్జి జిల్లా కేంద్రంలో ఆంధ్ర అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 800 మీటర్ల పరుగు పోటీల్లో అండర్-16 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు అజిత్ మజ్జిని మంగళవారం అభినందించారు.

## వాయిదా అంశం అజెండాలో చేర్చకపోవడంపై ఆగ్రహం

**కాశీబుగ్గ:** గత సమావేశంలో వాయిదా పడిన అంశం అనంతరం జరిగిన సమావేశంలో అజెండాలో పెట్టకపోవడం తీవ్ర తప్పిదమని మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. మంగళవారం పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్లు బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

**ఇచ్ఛాపురం:** బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి పిలుపునిచ్చారు. 12, 13, 14 వార్డు సచివాలయం ఆవరణలో మంగళవారం బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, హెచ్ఎం నీలాచలం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతం



హెచ్ఎంలకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

**టెక్కలి:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే విద్యా వ్యవస్థ బలోపేతమైందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వంట పాత్రలు, గ్రంథాలయం పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల సరోజనమ్మ, మండల విద్యా శాఖాధికారులు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల మార్పు



టెక్కలి శంభానవీధిలో సిమెంట్ స్తంభాలు వేస్తున్న సిబ్బంది

**టెక్కలి:** టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమార్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పలు వీధు ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించి సిమెంట్ పోల్స్ వేశారు. ఐరన్ స్తంభాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయంటూ రెండు రోజుల క్రితం స్థానికులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఏడీఈ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలను మార్పు చేశారు.

# ఆరోగ్య సురక్ష..పేదలకు భరోసా



వజ్రపుకొత్తూరు: పొల్లాడలో మందులు పంపిణీ చేస్తున్న పాలిన శ్రీనివాసరావు, ఉదయకుమార్, వైద్యులు



సోంపేట: సుంకిడిలో ఆరోగ్యసురక్ష కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తురామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



మందస: వీరగున్నమ్మపురంలోలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మందస పీహెచ్‌సీ వైద్యాధికారి మద్దిల సంపత్‌రావు



కోటబొమ్మాళి: సచివాలయం వద్ద ఈసీజీ పరీక్షలను పరిశీలిస్తున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



కవిటి: రాజపురం-2 సచివాలయంలో వైద్యసేవల కార్డు అందిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు భరోసా ఇస్తోందని వక్తలు పేర్కొన్నారు. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల్లో మంగళవారం ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు, అంగన్‌వాడీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు

– సాక్షి నెట్‌వర్క్

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కవిటి:** బొరివంక సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా మాణిక్యపురం ఫీడర్‌లోని బల్లిపుట్టుగ, బిగొనపపుట్టుగ, వరక, కుసుంపురం గ్రామాలకు బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం.నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.